# బీఆర్ఎస్‌లోకి వలసల వెల్లువ



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

కామారెడ్డి/ఆర్మూర్/ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 24 : బీఆర్ఎస్‌లోకి వలసల వెల్లువ కొనసాగుతున్నది. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారు. దీనికి తోడు అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని కుల సంఘాలు, గ్రామాలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నాయి.

**ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో..**

కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ మండలం అంబారీపేట్, గోపాల్‌పల్లి, ముత్యంపేట్ గ్రామాలకు చెందిన సుమారు 200 మంది బీజేపీ, కాంగ్రెస్ నుంచి ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి విప్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో అందరం కలిసి కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గంగ్ర మధుసూదన్ రావు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో..**

ఆర్మూర్ మండలం పిప్రి గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం యూత్ సభ్యులు 50 మంది సర్పంచ్ అసపురం శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సోమహేమంత్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు భోజన్న ఆధ్వర్యంలో 50మంది యువకులు ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అంకాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని జీవన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గుండా లింగన్న, అల్లేమ్ నరేశ్, ఆకుల నవీన్, ఆకుల గంగారాం తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో..**

ఎల్లారెడ్డి మండలం భిక్నూర్ గ్రామానికి చెందిన 50 మంది యువకులు ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సంక్షేమ పథకాలతో తిరుగులేని విధంగా పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలు మరొక్కసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ, భిక్నూర్ ఉపసర్పంచ్ గోనె శ్రీకాంత్, పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే జాజాల సురేందర్

## మంత్రి వేముల మాతృమూర్తికి ప్రముఖుల నివాళి

వేల్పూర్, అక్టోబర్ 24 : మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తల్లి మంజులమ్మ ద్వాదశ దినకర్మ మంగళవారం వేల్పూర్‌లోని మినీ స్టేడియంలో నిర్వహించారు. కార్యక్రమానికి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు హన్మంత్ షిండే, బిగాల గణేశ్‌గుప్తా, జీవన్‌రెడ్డి, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్‌చైర్మన్ బోయినిపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు పలువురు కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంజులమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాది మంది ప్రజలు తరలివచ్చి మంత్రి వేముల కుటుంబానికి సంఘీభావం తెలిపారు.



మంజులమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా తదితరులు



మంత్రిని ఓదారుస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులు, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ రాజు



మంత్రిని పరామర్శిస్తున్న విప్ గంప గోవర్ధన్

# కేసీఆర్ సభకు పకడ్బందీ ఏర్పాట్లు



సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

- ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి
- సభా ఏర్పాట్ల పరిశీలన

బాన్సువాడ టౌన్, అక్టోబర్ 24 : బాన్సువాడ పట్టణంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న పార్టీ భారీ బహిరంగ సభకు సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండాచూడాలని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. సభా ఏర్పాట్లను ఆయన మంగళవారం డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. భారీ ఎత్తున పార్టీ శ్రేణులు హాజరుకానున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మండలాల నుంచి వచ్చే వాహనాలకు పార్కింగు ఏర్పాట్లను చేయాలని స్పీకర్ పోచారం సూచించారు. స్పీకర్ వెంట బాన్సువాడ పురపాలక సంఘం చైర్మన్ జంగం గంగాధర్, పార్టీ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్ రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, బాన్సువాడ ఎంపీపీ నీరజా వెంకట్‌రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మోహన్ నాయక్, స్థానిక నాయకులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన



సభ స్థలిని స్వయంగా ట్రాక్టర్‌తో శుభ్రం చేస్తున్న జీవన్‌రెడ్డి

ఆర్మూర్, అక్టోబర్ 24: ఎన్నికల ప్రచారంలో భాగంగా నవంబర్ 3న ఆర్మూర్‌లో సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని ఆలూర్ బైపాస్ రోడ్డులో సభాస్థలి ఏర్పాటు కోసం స్థలాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ ఆశన్నగారి జీవన్‌రెడ్డి పరిశీలించారు. సభా స్థలి ఏర్పాటు, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. జీవన్‌రెడ్డి స్వయంగా ట్రాక్టర్‌తో సభాస్థలి ప్రదేశాన్ని శుభ్రం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పీసీ గంగారెడ్డి, చింటూ తదితరులు ఉన్నారు.



నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రామాలయాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తాతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు తీర్థప్రసాదాలను అందజేశారు.

–ఖలీల్‌వాడి, అక్టోబర్ 24